# అకుల మరియు ప్రిస్కిల్లలు క్రొత్త నాయకులను తీర్చిదిద్దారు

పిల్లలకు బోధించేవారు M1b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "పరలోకమందున్న తండ్రీ, క్రొత్త నాయకులకు తర్ఫీతు నివ్వడానికి నాకు సహాయంచేయి. ఎవరిమధ్య వారు సేవచేస్తున్నారో వారికి జ్ఞానాభివృద్ధి కలిగించే ఉపదేశం ఇచ్చేలా వారికి తోడ్పడేలా చేయి. నేను ఎవరికి శిక్షణనిస్తున్నానో వారు ఇతరులకు శిక్షణనివ్వడానికి సహాయం చేయి. ఆ విధంగా ఈ భూమి మీద నీ రాజ్యం విస్తరిస్తుంది."

**1. ఇతరులకు శిక్షణ నివ్వడానికి నీ హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకో.**



అకుల మరియు ప్రిస్కిల్లలు అపొల్లోను నాయకునిగా ఎలా తీర్చిదిద్దారో అపొ.కా. 18:24–28లో చూడండి.

- అకుల మరియు ప్రిస్కిల్లలు అపొల్లోకు ఎప్పుడు తర్ఫీతునిచ్చారు? అతని అవసరతను గూర్చి వినకముందా? లేక విన్న తర్వాతనా?
- అపొల్లో యొక్క అవసరతను గూర్చి విని జాగ్రత్తగా వివేచించిన తర్వాత అకుల మరియు ప్రిస్కిల్లలు అపొల్లోకు ఎక్కడ శిక్షణనిచ్చారు?
- అకుల మరియు ప్రిస్కిల్లలు తమ గృహంలో అపొల్లోకు శిక్షణ నిచ్చిన తర్వాత అతడేం చేశాడు? (27 & 28 వచనాలు చూడండి)
- అకుల మరియు ప్రిస్కిల్లలు క్రీస్తు పరిచర్యలో ఒక దళంతో కలిసి ఒకటే శృతితో పనిచేసారు. మీ సంఘంలోని భార్యభర్తల జంటలు కూడా అలాగే పనిచేయడానికి మీరేం చేస్తారు?

**నాయకులకు రెండు రకాలుగా శిక్షణనివ్వండి :**

1) ఒక సమూహానికి సందేశమివ్వడానికి – జనసమూహాలకు యేసు బోధించినట్టుగా.
2) ఒక చిన్న గుంపుకు తర్ఫీతునివ్వడానికి – యేసు తన శిష్యులను అపొస్తలులుగా సిద్ధపర్చినట్టుగా.

ఈ రెండు శిక్షణా విధానాల మధ్య సమతుల్యత పాటించండి.

- క్రొత్తగా జన్మించిన శిశువులవలె క్రొత్త నాయకులకు మరియు క్రొత్త సంఘాలకు వెంటనే తీర్చవల్సిన కొన్ని ప్రాముఖ్యమైన అవసరాలుంటాయి కొంత అనుభవం కలిగి వారిని తీర్చిదిద్దగలిగిన వారు వారికి అవసరం.
- పరిణితి చెందిన నాయకులకు మరియు పాత సంఘాలకు అంత శ్రద్ధ చూపించవల్సిన అవసరంలేదు. యేసు ప్రభువువలె పౌలు కూడా తాను శిక్షణ నిస్తున్న విశ్వాసులు తన సహాయం లేకుండా సేవచేయడం ప్రారంభించగానే వారికి తర్ఫీతునివ్వడం ఆపేశాడు.
- అవసరమైన వారికి "శిక్షణా శిబిరాలను" "వర్క్‌షాప్"లను నిర్వహించండి. అయితే అవి క్రొత్త నాయకుల అవసరాలన్నింటిని తీర్చలేవు. యేసు ప్రభువు మరియు పౌలు తమ శిష్యులకు శిక్షణ నిచ్చినట్టుగా మీరు కూడా ఇవ్వాలి.

ఒక నాయకుడు మరొక నాయకునికి శిక్షణనివ్వడంలో? ఈ ఏడు విషయాలను జ్ఞాపకముంచుకోండి.

- ప్రతి సభ్యునికి సహాయం చేయడానికి మరియు తర్ఫీతునివ్వడానికి సమయం వెచ్చించగలుగునట్లు మీ శిష్యబృందం సాధ్యమైనంత చిన్నదిగా ఉండేలా చూడండి.

- కాపరుల కుండవల్సిన లక్షణాలు మరియు సామర్థ్యాల విషయంలో మాదిరిగా ఉండండి. వారు మిమ్ములను సులభంగా అనుకరించే విధానంలో పనిచేయండి.
- ప్రతి శిష్యుడు చెప్పే విషయాలను జాగ్రత్తగా వినండి. మీ శిక్షణలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడు తాను మరియు తన సంఘం ఏం చేస్తున్నారో తమ అవసరతలేమిటో చెప్పాలి.
- ప్రతి శిష్యుడు లేదా శిక్షణలో ఉన్న నాయకుడు తన కార్యక్రమ ప్రణాళిక తయారుచేసుకోవడానికి సహాయపడండి. తమ అవసరాలు తీర్చకోవడానికి అతడు మరియు అతని సంఘం ఏం చేయాలో వ్రాసిపెట్టండి. క్రొత్త నిబంధన నిర్దేశించిన పరిచర్యలలో ఏవి ఆ సంఘంలో లోపించాయోలేక ఏవి బలహీనంగా ఉన్నాయో వాటిని అభివృద్ధి పర్చండి. ప్రతికూల విషయాలలో ఏర్పడే సమస్యల కొరకు ఎక్కువ సమయం హెచ్చించకండి. క్రొత్త సంఘాన్ని కట్టడంలో అంటే అబివృద్ధిపర్చడంలో తోడ్పడే ఏదో ఒక క్రొత్త విషయాన్ని ప్రతి శిక్షణా తరగతిలో మీరు చెప్పాలనే లక్ష్యం పెట్టుకోండి.
- శిక్షణలో ఉన్న నాయకులు తామేం చదువుతున్నారో మీరు చెప్పాలి. మీరు చదవమని చెప్పిన వాటి నుండి వారేం నేర్చుకొన్నారో అడగండి.
- మీకు అందుబాటులో ఉన్న పాఠ్యాంశాల నుండి ప్రతి శిష్యుని అవసరతలకు తగిన పాఠాలను ఎంపికచేసి ఇవ్వండి అందరూ ఒకే సమయంలో ఒకే పాఠాన్ని చదవనవసరంలేదు.
- ఒకరికొరకు ఒకరు ప్రార్థించండి, నడిపింపు కొరకు, శక్తి కొరకు మరియు నీవు పరిచర్య చేస్తున్న ప్రజల కొరకు ప్రార్థించండి.

**దేవుని వాక్యంలో తర్ఫీతు** (ఎవరు ఎవరికి శిక్షణ నిచ్చారో బాణం గుర్తులు సూచిస్తాయి)

**ఇత్రో** → మోషే → **ఇశ్రాయులీయుల పెద్దలు** (వీరు ఇశ్రాయేలీయులకు పెద్దలుగా ఉండి వారిని నడిపించారు)

**మోషే** → **యెహోషువ** (వాగ్దాన దేశాన్ని ఆక్రమించుకోవడానికి సైనికులను నడిపించాడు)

**దెబోరా** → **బారాకు** (విగ్రహారాధికులైన కనానీయులను జయించడానికి ఇశ్రాయేలు సైనికులను నడిపించారు)

**ఏలీ** → **సమూయేలు** → **రాజైన సౌలు** → మరియు **రాజైన దావీదు**

**నాతాను** → **దావీదు** → **సొలొమోను** → **షేబదేశపు రాణి**

**ఏలియా** → **ఎలీషా** → **రాజైన యెహోయాషు**

**దానియేలు** → **నెబుకద్నెజరు**

**మొర్దాకై** → **ఎస్తేరు**

**యేసు** → **ఆయన శిష్యులు** → **క్రొత్త సంఘాల పెద్దలు**

**ఫిలిప్పు** → **ఐతియోపియుడైన అధికారి**

**అకుల మరియు ప్రిస్కిల్ల** → **అపొల్లో**

**పౌలు** → **తిమోతి** → **నమ్మకమైన మనుష్యులు** → **ఇతరులు**

**2. మీ తోటిసేవకులతో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించండి.**

- నాయకులుగా ఉండడానికి శిక్షణ పొందవల్సిన విశ్వాసుల ఇండ్లను దర్శించండి. వారికి శిక్షణ నివ్వడానికి క్రమంగా వారిని కలుసుకోగలిగిన ఒక శిక్షకున్ని లేదా నాయకున్ని నియమించండి.
- ఒకవేళ మీ ప్రాంతంలోని ఇతర సంఘాలలో ఎవరికైనా శిక్షణ అవసరమైతే వారిని దర్శించి ఆ ఏర్పాటు చేయండి.

- ఏ విధమైన ఉపదేశం అవసరమున్న వారినైనా దర్శించండి. వారి అవసరతలను మరియు పరిచర్యచేయగల అవకాశాలను గుర్తించడానికి వారు చెప్పేది జాగ్రత్తగా వినండి.

**3. ఆరాధన సమయం కొరకు మీ జతపనివారితో కలిసి కార్యక్రమ ప్రణాళిక తయారు చేయండి.**

స్థానిక ఆచారాలు మరియు విశ్వాసుల అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి. క్రొత్త నాయకులకు శిక్షణ నివ్వడానికి మరియు సహాయం అవసరమైన వారికి తోడ్పడానికి కావల్సిన శక్తిని సామర్థ్యాన్ని ఇవ్వమని ప్రార్థించండి.

అకుల మరియు ప్రిస్కిల్ల అపొల్లోకు ఎలా తర్బీతు నిచ్చారో చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి. పాఠం మొదటి భాగంలో వారిని గూర్చి నేర్చుకొన్న విషయాలను చర్చించండి.

నాయకులకు శిక్షణ నివ్వడంలోని రెండు విధానాల మధ్య సమతుల్యతను ఎలా పాటించాలో వివరించండి. బైబిల్‌లో ఇతరులకు శిక్షణనిచ్చిన వారిని గూర్చి చెప్పండి.

**పౌలు – తిమోతి శిక్షణా శృంఖలాన్ని వివరించండి.**

- అందరినీ లేచి నిలబడి, నాలుగు గుంపులుగా విడిపొమ్మని చెప్పండి. ప్రతి గుంపు ఒక పట్టణమని వివరించండి.
- ఎవరినైనా 2 తిమోతి 2:2 చదవమని చెప్పండి. క్రొత్త సంఘాలను ఉత్పత్తిచేసే ఈ గొలుసు చర్యలో నాలుగు ప్రధాన బిందువులను ఈ వచనం వివరిస్తుంది: (1) అంతియొకయలో పౌలు, (2) ఎఫెసులో తిమోతి, (3) కొలస్సయిలోనున్న నమ్మకమైన సేవకులు, (4) లవదొకియలో నివసించిన మరికొందరు.

1. అంతియొకయ : అంతియొకయనుండి ముందుగా పౌలు మరియు బర్నబాలు దేవుని వాక్యాన్ని తీసుకొని వెళ్ళారు. మొదటి గుంపులోనుండి ఇద్దరిని బైబిల్ తీసుకొని రెండవ గుంపుకు వెళ్ళమని చెప్పండి. రెండవ గుంపు ఎఫెసు అన్నమాట.
2. ఎఫెసు : పౌలు తిమోతికి శిక్షణనిచ్చాడు. ఎఫెసులో దేవుని పనిని కొనసాగించడానికి అతన్ని అక్కడే వదిలి వెళ్ళాడు.
3. కొలస్సయి : తిమోతి "కొంత మంది నమ్మకమైన మనుషులకు" శిక్షణ నిచ్చాడు. ఎఫఫ్రాతో సహా ఎఫెసులోను, కొలస్సయిలోను పెద్దలుగా పనిచేసినవారు వీరే (కొలస్సి. 1:1–8)
4. లవదొకియ : కొలస్సయికి చెందిన ఎఫఫ్రా లవదొకియలోని మరికొంత మందికి శిక్షణ నిచ్చాడు. (కొలస్సి. 4:12–13)

ఇత్రో మోషేకు ఎలా శిక్షణ నిచ్చాడో చెప్పండి. లేదా నాటికంగా ప్రదర్శించండి. నిర్గమ. 18.

విశ్వాసులు ఈ మధ్యకాలంలో ఎవరికైనా తర్బీతునిస్తే దానిని గూర్చి నివేదికలిమ్మని అడగండి.

తాము సిద్ధపర్చుకొన్న నాటికను మరియు ఇతర అంశాలను ప్రదర్శించమని పిల్లలనడగండి.

ఇద్దరు లేదా ముగ్గురు కూడి ప్రార్థించండి, శిక్షణనిచ్చే విషయంలో ప్రణాళికలు తయారు చేయండి. ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

ఏలియా ఎలీషాకు ఎలా శిక్షణనిచ్చాడో తెలిపే నాటికను ప్రదర్శించండి. ఆ విషయంలో తాము తయారు చేసుకొన్న ప్రశ్నలను కూడ పిల్లలు పెద్దలనడగవచ్చు.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి రోమా. 16:3–5 చదవండి. రోమా నగరంలో, ఎఫెసులోని తమ గృహంలో అకుల మరియు ప్రిస్కిల్లలు సంఘాలకు అతిథ్యమిచ్చారని చెప్పండి (1 కొరింథి. 16:19) బహుశా కొరింథిలో కూడా అపొస్తలుల కాలంలో విశ్వాసులు ప్రభురాత్రి భోజనాన్ని ఎక్కడ ఆచారించారో ఇది మనకు జ్ఞాపకం చేస్తుంది. అక్కడ ప్రతి విశ్వాసికి ఇతరులతో సన్నిహితసంబంధం ఉండేది.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net